Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

PRAJA TELEVISION
The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 126 | హైదరాబాద్ | శనివారం 28 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

యుద్ధం రోజురోజుకీ మలుపు తిరుగుతోందని, దీనికి అనుగుణంగా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తగిన వ్యూహాలను రూపొందించుకోవాలి. ఆర్థిక వాణిజ్య రంగాలు స్థిరంగా కొనసాగేలా చర్యలు తీసుకోవటం, ఇంధన భద్రత, సరఫరా వ్యవస్థను పటిష్ఠపర్చటం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యాలు

- ప్రధాని మోదీ



# టీం ఇండియాలా పని చేద్దాం

**యుద్ధం వేళ అప్రమత్తంగా ఉండాలి**

స్థిర వాణిజ్యం, పటిష్ఠంగా సరఫరాల వ్యవస్థ, ప్రజా అవసరాలే ప్రాధాన్యాలు

**బ్లాక్‌మార్కెటింగ్‌పై ఉక్కుపాదం**

ఎరువుల నిల్వ, పంపిణీకి చర్యలు

**సీఎంలకు ప్రధాని మోదీ పిలుపు**

యుద్ధం ప్రభావంపై వర్చువల్‌గా సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 27: పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం తాలూకు ప్రకంపనలను, సవాళ్లను 'టీం ఇండియా'లా సమష్టిగా పని చేసి అధిగమిద్దామని రాష్ట్రాలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కరోనా సమయంలో దైనందిన జీవనానికి, వాణిజ్యానికి, సరఫరాలకు ఏర్పడిన ఆటంకాలను ఈ విధంగానే విజయవంతంగా అధిగమించామని, ఈసారి కూడా అదే రకంగా ముందుకెళ్దామన్నారు. నాలుగు వారాలుగా కొనసాగుతున్న ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం దేశ ప్రజల మీద తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో.. శుక్రవారం మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు (ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలను మినహాయించి), కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధం రోజురోజుకీ మలుపు తిరుగుతోందని, దీనికి అనుగుణంగా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తగిన వ్యూహాలను రూపొందించుకోవాలన్నారు. ఆర్థిక వాణిజ్య రంగాలు స్థిరంగా కొనసాగేలా చర్యలు తీసుకోవటం, ఇంధన భద్రత, సరఫరా వ్యవస్థను పటిష్ఠపర్చటం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటం ప్రభుత్వ ప్రాధాన్యాలని చెప్పారు. వేగంగా స్పందించి ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవటానికి వీలుగా..

- మిగతా 2వ పేజీలో





# కల్యాణ వైభోగమే

## వైభవంగా సీతారాముల కల్యాణం

భద్రగిరిలో పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి.. హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

ఆలయ విస్తరణ పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి.. నేడు శ్రీరామ పట్టాభిషేకం.. గవర్నర్ హాజరు

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు జానకీరాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు భద్రాచలం తరలివచ్చారు.

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 27 (ప్రజాతీర్పు):**

శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మిథిలా స్టేడియానికి సీతారాములను తీసుకువచ్చారు. ఆ తర్వాత వేదస్వస్తితో వివాహ వేడుకలు ప్రారంభిస్తూ ముందుగా విశ్వక్సేన పూజ నిర్వహించారు. ఆపై వరుసగా పుణ్యాహవచనం, శ్రీయోద్వాహం, రక్తాబంధనం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల సమయాన అభిజిత్ లగ్నంలో వధూవరులైన సీతారాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచారు. 12:11 గంటల సమయంలో మాంగళ్యధారణ జరగగా ఆపై తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. 12–40 గంటల సమయాన హారతి ఇవ్వడంతో కల్యాణ క్రతువు ముగిసింది. సీఎం సతీమణి గీతతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు.

**మహా సంకల్పం సమయంలో సీఎం**

భద్రగిరి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ నిర్వహించే సమయాన కల్యాణ మండపం వద్ద వరపూజ కార్యక్రమం జరుగుతోంది. అందులో భాగంగా పాద ప్రక్షాళన, మధుపర్కం, నూతన వస్త్రాల సమర్పణ, ఆభరణాల అలంకరణ చేయాల్సి ఉంది. అయితే మధుపర్కం సమయానికి కూడా సీఎం కల్యాణ మండపం దగ్గరకు రాకపోవడంతో తదుపరి కార్యక్రమమైన మహా సంకల్పాన్ని ఉదయం 11–37 గంటలకు మొదలెట్టారు. కాగా సీఎం 11–41 గంటలకు కల్యాణ మండపం దగ్గరకు

- మిగతా 2వ పేజీలో

## ఏఐ సవాళ్లకు

# తెలంగాణ రైజింగ్ వ్యూహం

**ఏఐ కంపెనీలు 'పీపుల్ క్రెడిట్స్' విధానం అమలు చేయాలి**

హార్వర్డ్ వర్సిటీ సింపోజియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్



**హైదరాబాద్, మార్చి 27 (ప్రజాతీర్పు):**

"కృత్రిమ మేధ(ఏఐ) మానవ చరిత్రలో గొప్ప ఆవిష్కరణ అయినప్పటికీ.. ఇది రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. సరైన నియంత్రణలు లేకపోతే.. దాని ప్రతికూల ప్రభావాలు పెరిగే అవకాశం ఉంది. కొత్త సాంకేతికతలపై ఉన్న భయాలు సహజమే అయినా.. ఏఐ విషయంలో పరిస్థితి భిన్నం. ప్రపంచానికి ఏఐ విసురుతున్న సవాళ్లకు సమాధానంగా 'తెలంగాణ రైజింగ్' వ్యూహాన్ని అమలు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాలోని హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ ఆధ్వర్యంలో హార్వర్డ్ యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన తొలి ఏఐ సింపోజియంలో తెలంగాణ తరఫున ఆయన వర్చువల్‌గా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సింపోజియంలో తొలి భారతీయ వక్తగా పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా

- మిగతా 2వ పేజీలో

# దద్దరిల్లిన పశ్చిమాసియా

**ఇరాన్ నివాసాలపై ఇజ్రాయెల్, అమెరికా దాడి**

26 మంది మృతి.. వీరిలో ఏడుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు

గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ పతీదాడి

హైఫా పోర్ట్‌పై ఇరాన్ క్షిపణి దాడి

బహ్రెయిన్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై ధ్వంసం

ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రతరం: ఐడీఎఫ్ రక్షణ చీఫ్ కట్జ్



టెహ్రాన్/బీరుట్/జెరూసలెం, మార్చి 27: ఇరాన్, అమెరికా మధ్య యుద్ధం వల్ల శుక్రవారం పశ్చిమాసియా దద్దరిల్లింది. ప్రతీకార దాడలతో విరుచుకు పడ్డాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగు తున్నాయి. తాజాగా ఇరాన్‌లోని ఇస్ఫహాసన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. నివాసాలపై దాడి చేయడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌లోని ఇస్ఫహాసన్ ప్రావిన్స్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో

- మిగతా 2వ పేజీలో



## ఇంధనంపై ఎక్సైజ్ సుంకం

# తగ్గింపు

పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 10, డీజిల్‌పై పూర్తిగా తొలగింపు

వాణిజ్య గ్యాస్ సరఫరా పెంపు

న్యూఢిల్లీ, మార్చి 27: పెట్రోల్, డిజిల్‌పై విధిస్తున్న అదనపు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇందు కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 13 నుంచి రూ. 3కు తగ్గించగా, డీజిల్‌పై రూ. 10 సుంకాన్ని పూర్తిగా తొలగించింది. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో చమురు మార్కెటింగ్ సంస్థలకు ఊరట లభించినట్లయ్యింది. ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి దాదాపు మూతపడటంతో ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు సరఫరాలో తీవ్ర ఇబ్బందులు తలెత్తి, అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు మళ్లీ భగ్గుమం టున్న విషయం తెలిసిందే. ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 100 డాలర్లు దాటింది. అయినా దేశీయంగా పెట్రోల్, డీజిల్‌పై ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు లీటర్ పెట్రోల్/డీజిల్ పై దాదాపు

- మిగతా 2వ పేజీలో



## ఏప్రిల్ 25న కవిత

# కొత్త పార్టీ

**అదేరోజు జెండా ఎగురవేస్తా**

వచ్చే జెడ్పీ ఎన్నికల్లో పోటీ చేస్తాం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

నిజామాబాద్, మార్చి 27: తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా జరగలేదని, తెలంగాణ సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయాల మేరకు నీళ్లు, నిధులు, నియమ కాలను తెలంగాణ సాధించుకోలేకపోయిందని, వీటి సాధనకే కొత్త రాజకీయ పార్టీని స్థాపించాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పారు. జిల్లా వార్తలు ఏప్రిల్ 25న రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటిస్తానని ఆమె ప్రకటించారు. నిజామాబాద్ నగరంలోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కొత్త చైతన్యం ఏదివచ్చినా తెలంగాణ ప్రజలు ఆదరిస్తారన్న విశ్వాసంతో పార్టీ స్థాపిస్తున్నా నన్నారు. ఒక ఆడబిడ్డ పెట్టిన పార్టీని ప్రజలు అక్కున చేర్చుకుని, ఆదరిస్తారన్న నమ్మకం ఉందన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజల ఆశీస్సులతో కొత్త పార్టీ ప్రకటనను శ్రీరామనవమి పర్వదినాన శ్రీరాముని ఆశీస్సులతో ప్రకటించినట్లు కవిత తెలిపారు. రేవంత్ సర్కార్

- మిగతా 2వ పేజీలో



# కల్యాణ వైభోగమే



(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్నారు. అనంతరం 11--46 గంటలకు నూతన వ్రస్త్రాలను సీఎం దంపతులతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు సమర్పించారు. కల్యాణం సందర్భంగా సీతారాముల గోత్రాల విషయంలో నెలకొన్న వివాదం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై కల్యాణం జరిపించే వైదికులు స్పందించారు. కన్యావరణం సందర్భంగా గోత్రాలు చెప్పే విషయంలో శ్రీరాముడికి నారాయణుడి గోత్రమైన అచ్యుత గోత్రాన్ని, సీతమ్మ వారికి లక్ష్మీదేవి గోత్రమైన సౌభాగ్య గోత్రాన్ని చెప్పారు. రామదాసు కాలం నుంచి ఇవే గోత్రాలు చెబుతున్నారని, ఇకపై కూడా ఇవే గోత్రాలను చదువుతామని, ఇందులో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు.

### రూ.351 కోట్లతో అభివృద్ధి పనులు

ఉదయం 10-45 గంటలకు సారపాకలోని హెలిప్యాడ్‌కు సీఎం చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా భద్రాచలం ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత రూ.351 కోట్లతో చేపట్టే ఆలయ విస్తరణ, పునరుద్ధరణ, పుష్కరఘాట్ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన పనులకు భూమి పూజ నిర్వహించారు. వచ్చే పుష్కరాల నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా చెప్పారు. సీఎం రాక సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. నిలువ నీడ, మంచినీటి కోసం అల్లాడిపోయారు. కల్యాణం ముగిసిన మరుసటి రోజు భద్రాచలంలో శ్రీరాముడికి పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు శనివారం జరిగే వేడుకకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా రానున్నారు. ఇందుకోసం మిథిలా స్టేడియంలో దేవాదాయ శాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది.

## ఏప్రిల్ 25న కవిత కొత్త పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

రైతులను విస్మరించిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని.. పంటలు చేతికి వచ్చే సమయంలో రైతుబంధు విడుదల చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. రైతు సమస్యల పట్ల బీఆర్ఎస్ నాయకులు ఎందుకు నోరు మెదపడంలేదని ఆమె అన్నారు. తాను స్థాపించే రాజకీయ పార్టీ కి తన తండ్రి కేసీఆర్ ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయన్నారు. యువత రాజకీయాలకు దూరంగా ఉండకుండా రాజకీయాల్లో చేరి తమతో కలిసి రావాలని యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి తరపున గ్రామగ్రామాన ఇప్పటికే కార్యకర్తలు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని, వచ్చే జెడ్పీ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేస్తామన్నారు. వచ్చే రెండేళ్లలో తమ కొత్త పార్టీని బలోపేతం చేస్తానని కవిత తెలిపారు. తన పార్టీ ఎవరికి బీ టీంగా ఉండబోదని, నంబర్‌వన్ పార్టీ గా తీర్చిదిద్దుతామని.. భవిష్యత్తులో తమ పార్టీ అధికా రంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తంచేశారు. కాన్షీరాం ఆలోచన విధానం మేరకు పార్టీని ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు.

బీసీల రిజర్వేషన్ల కోసం తెలంగాణ జాగృతి ఆందోళనతో కేంద్రం దిగి వచ్చిందని, ఆ తర్వాతే కులగణన ప్రకటన చేసిందని కవిత చెప్పారు. తన నాయకత్వంలోనే అసెంబ్లీలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఆధ్వర్యంలో తాను నిర్వహించిన ఆందోళన ఫలితమే అన్నారు.మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కూ డా తన పోరాటాల ఫలితం అని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మహిళల ఐక్యతతో కలిసి రా ష్ట్రంలో భావస్వరూప్యత గల వ్యక్తులతో 27 రో జులపాటు చర్చలు జరిపి ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు మేడ్చల్ జిల్లా మొయినాబాద్‌లో రాజకీయ పార్టీని ప్రకటిస్తానని కవిత తెలిపారు. టేకు మట్ల బాధితుల కోసం ఆమరణ నిరాహార దీక్షకు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీతో ఉద్యమం చేపట్టిన తర్వాతే ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు నివాసగృహాలు కట్టించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఉన్నప్పటికీని తెలంగాణలో ఎన్ని కొత్త పరిశ్రమలు స్థాపించారు, ఏ మేరకు నిధులు రాష్ట్రానికి తెచ్చారని ప్రశ్నించా రు. మూసి ప్రాజెక్టుపై డీపీఆర్ లేదని ముం దుగా ప్రశ్నించింది తానే అని ఆమె గుర్తుచేశారు. డీపీఆర్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా బ్యాంకు లో అప్పుల కోసం వెళ్తుంటే బీజేపీ అడ్డులేద న్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేకమంది ప్రజాప్రతినిధులు తనతో టచ్‌లో ఉన్నారని అన్నారు.

## టీం ఇండియాలా పని చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య నిరంతర సంప్రదింపులు, సమన్వయం అవసరమని ప్రధాని పేర్కొన్నారు.

### కంట్రోల్ రూంలతో నిరంతర పర్యవేక్షణ

ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరాలు కొనసాగేలా చూడాలని మోదీ నిర్దేశించారు. బ్లాక్‌మార్కెటింగ్‌కు, అక్రమంగా ధరలు పెంచి విక్రయాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కంట్రోల్‌రూంలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. ముఖ్యంగా ఎరువుల నిల్వ, పంపిణీలకు ప్రాధాన్యం ఇవ్వాలని మోదీ సూచించారు. తప్పుడు సమాచారం, వదంతుల మీద కన్నేసి ఉంచాలని, ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా ఎప్పటికప్పుడు విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తుండాలని ప్రధాని చెప్పారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఏజెంట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నౌకాయానం, నిత్యావసరాల సరఫరాలు, తీరప్రాంత కార్యకలాపాలకు సంబంధించిన సవాళ్ల విషయం లో సరిహద్దు, తీరప్రాంత రాష్ట్రాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో అధిక సంఖ్యలో భారతీయులున్న రాష్ట్రాలు.. వారితో సమన్వయానికి వీలుగా హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసుకోవాలని, నోడల్ అధికారులను నియమించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవటానికి జిల్లా స్థాయిలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎంలు, లెఫ్టినెంట్ గవర్నర్లను మోదీ నిర్దేశించారు. ఈ సమావేశంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా పాల్గొన్నారు. ఎన్నికల నియమావళి కారణంగా ఎన్నికలు జరిగే తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్, అస్సాం సీఎంలు పాల్గొనలేదు. కాగా, పశ్చిమాసియా యుద్ధం ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్షించటానికి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో ఓ అనధికార మంత్రుల బృందాన్ని (ఇన్‌ఫార్మల్ మినిస్టర్స్ (గ్రూప్‌ను) కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లుగా ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేంద్రమంత్రులు అమిత్‌షా, నిర్మలా సీతారామన్, హర్దీప్ సింగ్ పురి ఈ బృందంలో సభ్యులుగా ఉంటారని తెలిపాయి.

## ఇంధనంపై ఎక్సైజ్ సుంకం తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 48 వరకు నష్టపోతున్నాయి. ఈ నేపథ్యం లో అదనపు భారాన్ని తగ్గించుకునేందుకు నయారా ఎనర్జీ ఇంధన ధరలను పెంచింది.

మిగతా చమురు సంస్థలు కూడా ఆ బాటపట్టే అవకాశం ఉండటంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాలపై ఇంధన సంస్థలకు ఊరట కల్పించింది. ఈ నిర్ణయంతో రిటైల్ మార్కెట్‌లో పెట్రోల్, డిజీల్ ధరలు తగ్గే అవకాశం లేదు. ఇంధన ధరల భారాన్ని సంస్థలు ప్రజలపైకి బదిలీ చేయకుండా ఈ చర్య కొంతమేర ఉపకరిస్తుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

### మరో 20 శాతం వాణిజ్య గ్యాస్ సరఫరా పెంపు

వాణిజ్య గ్యాస్ సరఫరాకు సంబంధించి కూడా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్పీజీ సరఫరాను మరో 20 శాతం పెంచింది. గతవారం పెంచిన 50 శాతంతో పోలిస్తే 70 శాతం పెంచినట్లయ్యింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాసినట్లు కేంద్రం తెలిపింది. దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, మార్చి 14 నుంచి మార్చి 26 వరకు వాణిజ్య వినియోగదారులకు 30వేల టన్నుల ఎల్పీజీని సరఫరా చేశామని కేంద్రం స్పష్టం చేసింది. ప్రపంచం ఇంకా యుద్ధం లాంటి పరిస్థితిలోనే ఉందని, దీంతో దేశ చమురు, ఎల్పీజీ సరఫరా ప్రభావితమైందని, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలతోపాటు ఇతర పెట్రోలియం ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దేశంలో తగినంత ముడిచమురు నిల్వలున్నాయని, రాబోయే రెండు నెలల వరకు ఎలాంటి ఢోకా లేదని కేంద్రం స్పష్టం చేసింది.

# దద్దరిల్లిన పశ్చిమాసియా



(మొదటి పేజీ తరువాయి)

కనీసం 26 మంది మరణించినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో ఏడుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నారని పేర్కొంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇజ్రాయెల్ అమెరికా దాడుల్లో ఇరాన్‌లో ఇప్పటి వరకు 1900 మందికి పైగా ప్రజలు మరణించారని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ఇజ్రాయెల్‌లో 18 మంది, గల్ఫ్‌లో 20 మంది మరణించారు. 13 మంది అమెరికా సైనికులు కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో 1100 మందికి పైగా మరణించారి అక్కడి అధికారులు తెలిపారు.ఇరాక్‌లో మరో 80 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. దీర్ఘ, మధ్యశ్రేణి క్షిపణుల దాడులు చేసినట్లు ఐఆర్‌జీసీ పేర్కొంది. ఈ దాడుల్లో బహ్రెయిన్‌లోని అమెరికా పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థ నిర్వహణ కేంద్రం నాశనమైనట్లు తెలిపింది. అయితే భారతీయులకు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ.. టెహ్రాన్‌కు సంఘీభావం తెలిపిన దేశాలకు ఇరాన్ వినూత్నం గా కృతజ్ఞతలు చెప్పింది. క్షిపణిపై 'భారత ప్రజలకు కృతజ్ఞతలు' అనే సందేశాన్ని రాసి ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. స్పెయిన్, జర్మనీ, పాక్‌కు వంటి ఇతర దేశాలకు కూడా టెహ్రాన్ ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ ట్వీట్ చేసిం ది. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇజ్రాయెల్ మీద ఇరాన్ విరుచుకుపడింది. కీలకమైన హైఫా పోర్ట్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడి చేసింది. నౌకాదళ మరమ్మతు కేంద్రా లు, లాజిస్టిక్స్ విభాగాలు, భారీ ఇంధన నిల్వ కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఇరాన్ డ్రోన్ సామర్థ్యం తగ్గిందన్న అమెరికా- వాదనలకు ఈ దాడి సమాధా నమని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) గురువారం తెల్లవారుజామున ఇజ్రా యెల్, అమెరికా స్థావరాలపై 82వ విడత ప్రతీకార దాడులను ప్రారంభించింది. హైఫా పోర్ట్‌తోపాటు డెడ్ సీ సమీపం లోని ఇజ్రాయెల్ అణు కార్యక్రమాలకు సంబంధించిన పరిశ్రమలు, సైనికకమాండ్ సెంటర్లపై దాడులు జరిపినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఇరాన్‌లో భూతల దాడికి ప్రయత్నిస్తే, అమెరికా- ఇజ్రాయెల్ దళాలకు నరకం చూపిస్తామని తీవ్రంగా హెచ్చరించింది. ఇజ్రాయెల్ వైపు నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, హైఫా రిఫైనరీ కాంప్లె క్స్ వద్ద మంటలు చెలరేగాయి. విద్యుత్ సరఫరాకు స్వల్పఅంత రాయం కలిగినా, పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి. ఈ దాడుల వల్ల హైఫా పోర్ట్ కార్యకలాపాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. అదానీగ్రూప్ నిర్వ హిస్తున్న ఈ పోర్ట్ వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్‌కు ఎంతో కీలకం.

### ఇరాన్‌పైకి 850కి పైగా క్షిపణులు

అమెరికా బలగాలు కలిసి ఇరాన్‌పై దాడులు ప్రారంభించి 28 రోజులు అవుతోంది. ఈ నాలుగు వారాల వ్యవధిలో అమెరికా 850కి పైగా తోమహాక్ క్షిపణులను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇలాం టి మరిన్ని క్షిపణులను వేసేందుకు చర్చలు జరిగాయని వాసింగ్టన్ పోస్టు పేర్కొంది.

### ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రం

ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రతరం చేస్తామని, వాటిని మరింత విస్తరిస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ తెలిపారు. ఈ యుద్ధ నేరానికి ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని కట్జ్ తెలిపారు. టెహ్రాన్‌లోని బాలిస్టిక్ క్షిపణులు, ఆయుధాల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. పశ్చిమ ఇరాన్‌లోని క్షిపణి ప్రయోగ, నిల్వ కేంద్రాలపై కూడా దాడులు చేసినట్లు వెల్లడించింది. గల్ఫ్ దేశాలకు ఇరాన్ మరో వార్నింగ్ ఇచ్చింది. ఇప్పటికే అమెరికా నేవీ బేస్‌లను పలు గల్ఫ్ దేశాల్లో ఏర్పాటు చేసుకున్నందున ఆ దేశాలపై దాడులకు దిగిన ఇరాన్ మరో సారి వారిని హెచ్చరించింది. తమతో యుద్ధం చేస్తున్న వారికి గల్ఫ్ దేశాల్లోని హోటళ్లలో ఆశ్రయం ఇస్తున్నారని, అవి మూసుకోవాలని సూచించింది. ఒకవేల వారికి ఆశ్రయం ఇస్తే మాత్రం మరోసారి తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది.

### ఇరాన్ భూతలంలో కమ్ముకుంటున్న యుద్ధ బలగాలు

అమెరికా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య గత 28 రోజులుగా జరుగుతన్న వైమానిక దాడులతో దద్దరిల్లుతున్నాయి. అయితే ట్రంప్ ఓవైపు ఇరాన్‌కు షరతులు విధిస్తూ.. డెడ్‌లైన్ పొడిగిస్తూ.. మరో వైపు అమెరికా సైన్యాన్ని ఇరాన్‌పై మోహరిస్తూ.. ఇక భూతల యుద్ధమే వ్యూహం రచిస్తున్నారు. అందుకే ఇరాన్‌కు మరో 10 రోజుల గడువు ఇస్తూ.. ఏప్రిల్ 6 లోపు షరతులకు అంగీకరించాలని హెచ్చరించారు. మరోపక్క ఇరాన్‌పై భూతల దాడికి అమెరికా సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఖర్గ్ ద్వీపం టార్గెట్‌గా రెండు మెరైన్ గ్రూపులతోపాటు అదనంగా 7,000 మంది సైనికులు కూడా అగ్రరాజ్యం తరలిస్తోంది. ట్రంప్ పన్నాగాన్ని పసిగట్టి ఇరాన్ సిద్ధమవుతోంది. 10 లక్షల మంది సైన్యాన్ని ఏకం చేయడంతోపాటు ఐఆర్‌జీసీ, బసిజ్ ఫోర్స్ తదితర అనేక దళాలను బలోపేతం చేస్తోంది. యుద్ధంలోకి ఇరాన్ 12 ఏళ్ల పిల్లలు సైతం దించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇంకోవైపు ఇజ్రాయెల్ కూడా తమ బలగాలను సమీకరిస్తోంది. దీంతో భతల యుద్ధ వాతావరణం ఆసన్నమవుతున్నట్లు స్పష్టమవుతోంది.

## ఏఐ సవాళ్లకు తెలంగాణ రైజింగ్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. "హైదరాబాద్‌లో అద్భుతమైన నైపుణ్యమున్న మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి. అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా.. ఏఐ అభివృద్ధికి ప్రపంచ కేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగర నిర్మాణం చేపడుతున్నాం. ఈ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకంగా ఏఐ సిటీ ఏర్పాటు చేసి, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

### ఉద్యోగాలపై ప్రభావం.. మారుతున్న పనితీరు

ప్రపంచవ్యాప్తంగా ఏఐపై విస్తృత చర్చ జరుగుతోంది. చాట్ జీపీటీ ప్రారంభం తర్వాత జెమినై, గ్రోక్, డీప్‌సీక్, పర్‌ప్లెక్సిటీ వంటి అనేక లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎంలు) మన రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. ఏఐ వైద్యులు, న్యాయవాదులు, ఆర్కిటెక్టులు, రచయితలు, విధాన రూపకర్తల పాత్రను పూర్తిగా తొలగించకపోయినా.. పని స్వరూపాన్ని మార్చుతుంది. ప్రత్యేకంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు తగ్గే అవకాశముంది. సంస్థలు తక్కువ మంది సిబ్బందితో ఎక్కువ ఉత్పత్తి సాధించే పరిస్థితి వస్తుంది. ఏఐ ప్రభావాన్ని సమతౌల్యం చేయడానికి రాష్ట్రంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, మౌలిక సదుపాయాల రంగాల్లో భారీగా పెట్టుబడులు పెంచుతున్నాం. బ్లూ కాలర్ ఉద్యోగాల సృష్టికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నాం. చైనా ప్లస్ వన్ వ్యూహంలో భాగంగా తయారీ రంగాన్ని అభివృద్ధి చేయాలని, గ్రీన్ ఎనర్జీ ఆధారంగా పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం దృష్ట్యా భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి చర్యలు చేపడుతున్నాం. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి.. రీ-స్కిల్లింగ్ కార్యక్రమాలు అమలు చేయాలని భావిస్తున్నాం. కాలుష్య నియంత్రణలో కార్బన్ క్రెడిట్స్ మాదిరిగా.. ఉద్యోగాల నష్టానికి పరిహారం చెల్లించే విధంగా ఏఐ కంపెనీలు 'పీపుల్ క్రెడిట్స్' విధానం అమలు చేయాలి. భారీ విలువ కలిగిన సంస్థలు సమాజానికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణలో ఏఐ, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, పర్యావరణ స్థిరత్వం రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఏఐను సమాజానికి ఉపయోగకరంగా, న్యాయంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సింపోజియం ఏఐ అమలులో ప్రపంచానికి నూతన మార్గదర్శకాలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకూ మరింత విధ్వంసకర రూపాన్ని సంతరించుకుంటోంది. ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ శుక్రవారం వైమానిక దాడులు చేసింది. ఆ దేశంలో దాడుల ఉద్ధృతిని మరింత పెంచుతామనీ ప్రకటించింది. ఈ పరిణామాలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న టెహ్రాన్.. పశ్చిమాసియా వ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ అనుబంధ పరిశ్రమలు, కంపెనీలపై భీకర దాడులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులంతా ఆయా పరిశ్రమలు, కంపెనీలను వెంటనే విడిచి వెళ్లిపోవాలని అది హెచ్చరికలు జారీచేసింది. మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. సంప్రదింపులు బాగానే సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరిచేందుకు తాను ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకూ పొడిగిస్తున్నట్లు కూడా తెలిపారు. టెహ్రాన్ మాత్రం చర్చల ఊసెత్తడం లేదు. ఇక ఇరాన్‌లో భూతల దాడులకు సిద్ధమవుతోందన్న విశ్లేషణలకు బలాన్నిచ్చేలా.. పశ్చిమాసియాకు మరో 10 వేలమంది పదాతిదళ సైనికులను పంపేందుకు అమెరికా ప్రణాళికలు రచించిందంటూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ కథనాన్ని వెలువరించడం ఆందోళనను మరింత పెంచుతోంది. దాదాపు 2,500 మంది మెరైన్లతో అమెరికా నౌకల బృందం కూడా పశ్చిమాసియాకు చేరుకుంటున్నట్లు తెలుస్తోంది.

### భారజల రియాక్టర్, ఎల్లోకేక్ కేంద్రం లక్ష్యంగా

ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ శుక్రవారం కూడా దాడులకు దిగింది. దీంతో ఇజ్రాయెల్‌వ్యాప్తంగా సైరన్ల మోత వినిపించింది. తమ దేశంలో పౌర ఆవాసాలపై క్షిపణి దాడులను ఆపాలని టెహ్రాన్‌ను తాను, తమ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మాట వినకపోతే ఇరాన్‌లో దాడులను మరింత విస్తరిస్తామని, దాడుల ఉద్ధృతినీ పెంచుతామని పేర్కొన్నారు. అనంతరం కొన్ని గంటలకే.. ఇరాన్‌లో రెండు అణుకేంద్రాలపై దాడులు జరిగాయి. సెంట్రల్ ఇరాన్‌లోని యాజ్డ్ నగరంలో అర్దాకన్ ఎల్లోకేక్ ఉత్పత్తి కేంద్రంపై వైమానిక దాడి చోటుచేసుకుంది. పౌడర్ రూపంలో ఉన్న గాఢ యురేనియంను ఎల్లోకేక్ అంటారు. యురేనియం శుద్ధి ప్రక్రియలో దీని తయారీ ఒక భాగం. ముడి యురేనియం నుంచి మాలిన్యాలను తొలగిస్తే ఎల్లోకేక్ ఏర్పడుతుంది. ఇరాన్‌కు చెందిన అరాక్ భారజల రియాక్టర్‌పైనా బాంబులతో దాడి జరిగింది. ఈ రెండు అణుకేంద్రాలపై దాడులను ఇరాన్ ధ్రువీకరించింది. అయితే ప్రాణనష్టమేమీ జరగలేదని, రేడియేషన్ వ్యాప్తి ముప్పు కూడా లేదని స్పష్టం చేసింది. దీంతో పెను ముప్పు తప్పినట్లయింది. నిరుడు జూన్‌లోనూ అరాక్ సముదాయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు జరిగాక.. పశ్చిమాసియావ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ అనుబంధ పరిశ్రమలు, కంపెనీల ఉద్యోగులు తమ పనిప్రదేశాలను వీడాలని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెచ్చరిక జారీచేసింది. పనిప్రదేశాలకు కనీసం కిలోమీటరు వ్యాసార్థంలోపు ఎవరూ ఉండొద్దని పేర్కొంది.

### ఇరాన్ అభ్యర్థనతో గడువు పెంపు: ట్రంప్

హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవడం కోసం ఇరాన్‌కు తాను ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకు పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అప్పటిదాకా ఇరాన్ ఇంధన కేంద్రాలపై దాడులు చేయబోమన్నారు. వాస్తవానికి 48 గంటల్లో హర్మూజ్‌ను తెరవాలని, లేకపోతే ఇరాన్ విద్యుత్కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై భీకర దాడులు చేస్తామని ట్రంప్ ఇటీవల అల్టిమేటం జారీచేశారు. తర్వాత ఆ గడువును ఐదు రోజులకు పెంచారు. దాన్ని వచ్చే నెల 6 వరకు పొడిగిస్తున్నట్లు గురువారం 'ట్రూత్ సోషల్'లో తెలిపారు.

# పలు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్ సరోజ దంపతులు





(వి,వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చ్ 27

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామక్రిష్ణపూర్ పర్యటించిన కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. 7 వ వార్డు,కొత్త తిమ్మాపూర్, పాత తిమ్మాపూర్ అమ్మ గార్డెన్, తోపాటు కేతనపల్లి మనబడి మున్సిపాలిటీల్లో పలు హనుమాన్ ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి, సరోజా దంపతులు. పూర్ణ కుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు.. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్న కార్మిక మైనింగ్ శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి. సీతారాముల కంటే ఆదర్శ దంపతులు ఈ విశ్వంలో లేరు.రాముడు చూపిన బాటలో మనం నడవాలి..మనకి రాముడి జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం. భార్య, తండ్రి,తల్లి ఒ కుటుంబ సభ్యులను ఎలా ప్రేమించాలో రాముడు చూపించాడు. శ్రీరామ రాజ్యం స్థాపించి రాముడు ఒక రాజ్యాన్ని ఎలా పరిపాలించాలో చూపించాడు. కష్ట సమయాల్లో జీవితాన్ని ఎలా గడపాలో రాముడు చూపించాడు. ఒక ఆదర్శవంత మైన జీవితాన్ని గడిపి,మానవ జన్మకున్న విశిష్టతను ఆవిష్కరించిన రామాయణ నాయకుడు, ధర్మమూర్తి,శ్రీరామచంద్రమూర్తి



## ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం

### లడ్డు వేలం పాటలో 70 వేలకు దక్కించుకున్న భక్తుడు

ఎల్లారెడ్డిపేట, మార్చి 27 (ప్రజాతీర్పు)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంతో పాటు వివిధ గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల విందుగా జరిగింది. రాచర్ల గుళ్ళపల్లి లోని మూడు ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ హాజరై కళ్యాణని తిలకించారు. నారాయణపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారామచంద్రస్వామి కళ్యాణం ఘనంగా జరిగింది.ఉదయం స్వామి వారి వేడుకోలు ఆంజనేయస్వామి ఆలయం నుండి వచ్చి పెళ్లి మండపం పైకి స్వామివారిని తీసుకువచ్చారు. అర్చకులు వేణుగోపాల చారి నవీన్ చారి మనోహరాచార్యులు కళ్యాణాన్ని నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి పట్టు వస్త్రాలు తలంబ్రాలను పంపించారు. అనంతరం లడ్డును వేలం పాట వేయగా 70 వేల రూపాయలకు వంగల లింగారెడ్డి వేలంపాటలో దక్కించుకున్నారు స్వామివారి వ్రతానికి బచ్చు మోహన్ 40 వేల రూపాయలతో మెట్లను చేయించారు.సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి,ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్, ఎస్సై రాహుల్ రెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు 50 వేల రూపాయలకు అశ్విని ఆసుపత్రి డాక్టర్ జి సత్యనారాయణ స్వామి అన్నదానం చేశారు. స్వామి వారి కళ్యాణం ఏర్పాట్లను సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య,ఆలయ కమిటీ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులు,భక్తులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, వివిధ ఆలయ కమిటీ చైర్మన్ లు, పలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్ ఎం జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్స్ సదస్సు

(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 27

గురువారం రోజున రాష్ట్ర జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మహేందర్ రావు పుట్టా, కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్లు మరియు జిల్లా కమిటీ సభ్యులతో హైదరాబాదులోని కోటి లో గల హెచ్ వన్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత సమస్యలు, ఉద్యోగుల పరిస్థితులు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అనంతరం కమిషనర్ ని, జేడీ ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతి పత్రంలో ముఖ్యంగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అలాగే ఉద్యోగులందరికీ 5% ఇంక్రిమెంట్స్ మరియు 8% లాయల్టీ బోనస్, ప్రతి నెల ఐదో తారీకు లోపు వేతనాలు వెయ్యాలని ఇంకా ఇతర సమస్యలపై వాటిని పరిష్కారంపై దృష్టి సాధించాలని విన్నవించుకోవడం జరిగినది. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా, త్వరలో ముఖ్యమంత్రి ని కూడా కలిసి రెగ్యులరైజేషన్ సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఎన్ హెచ్ ఎం జేఏసీ నిర్ణయించింది.ఎన్ హెచ్ ఎం జేఏసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎన్,హెచ్, ఎం,అధ్యక్షులు డాక్టర్ గౌరీ శంకర్, కో ఆర్డినేటర్ డి.వినోద్ మరియు 33 జిల్లాల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం పట్టు వస్త్రాల సమర్పణ

(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) మార్చి 27 :

హరిహర క్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు.గౌరవ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మరియు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారు రాష్ట్ర ప్రభుత్వ తరఫున పట్టు వస్త్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగర్వాల్ గారికి, ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ గారి తరఫున కూడా ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించబడ్డాయి. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు కూడా పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి. గీతే, వేములవాడ ఆర్డీఓ శ్రీమతి రాధాబాయి, ఆలయ అధికారులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ కాలనీలో శ్రీ రాములోరి కళ్యాణం కన్నుల పండుగ గా జరిగింది

సూరారం, మార్చి 27 (ప్రజా తీర్పు)

సూరారం విశ్వకర్మ కాలనీలో శ్రీరాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా, కనులపండువగా జరిగింది. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తి, శ్రద్ధ, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచింది. కాలనీ మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, భక్తులు "శ్రీరామ" నామస్మరణతో మార్మోగించారు. ఉదయం నుంచే ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆ దివ్య దృశ్యాన్ని దర్శించి ఆనందభరితులయ్యారు. అలంకరించిన మండపం, పుష్పాలతో చేసిన అలంకరణలు, సంప్రదాయ వాద్యాలు కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు అందరూ కలిసి భక్తి పరవశంతో కార్యక్రమాన్ని ఆస్వాదించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. నిర్వాహకులు చేసిన సమగ్ర ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా నిర్వహించడం ప్రత్యేకంగా ప్రశంసలు అందుకుంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. శ్రీరాముల వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.



## శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా షాపూర్ నగర్ మార్కెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉత్సవావం

షాపూర్ నగర్, మార్చి 27 (ప్రజా తీర్పు)

శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా షాపూర్ నగర్ మార్కెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారి పానకం భక్తులకు మరియు స్థానిక ప్రజలకు ఘనంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా ప్రాంతంలోని భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరై, శ్రీరాముని నామస్మరణతో పానకం స్వీకరించారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఆనందోత్సాహాలతో నిండిపోయింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పాల్గొని ఈ పుణ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే మార్కెట్ అసోసియేషన్ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని ఎంతో భక్తి భావంతో నిర్వహించగా, ప్రజలు వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీరాముని కృపతో అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతాయని పేర్కొన్నారు.



## రామభక్తులకు మజ్జిగ పంపిణి చేసిన పసులోటి రాధ కుటుంబ సభ్యులు

(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చ్ 27

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా బజార్ ఏరియా నుంచి కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వీక్షించడానికి వెళ్లేటువంటి భక్తుల దాహార్తిని తీర్చడం కోసం స్థానిక హనుమాన్ బస్తికీ చెందిన పసులోటి రాద, వారి కుటుంబ సభ్యులు కలిసి శుక్రవారం మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామభక్తులకు సేవ చేయడం సాక్షాత్తు శ్రీరాముడికి సేవ చేయడంగానే తామందరం భావిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది ఉడత భక్తిగా భక్తులకు సేవ చేసుకోవడం ఆ శ్రీరామచంద్రుడు తమకు ఇచ్చిన ఓ చిరు అవకాశంగా భావిస్తామని అన్నారు.



## శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 27

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలంలోని ఆలూరు,తాట్లవాయి,ఒడ్డే లింగాపూర్,రామోజీపేట,రాయికల్, అయోధ్య, అల్లిపూర్ పలు గ్రామాలలో జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మండల ఒ పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్,కౌన్సిలర్లు రాకేష్ నాయక్,కోరుకంటి రాము,ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు నాయకులు మోర వెంకటేశ్వర్లు, రమాపతిరావు,రాజలింగం, అనుమల్ల మహేష్,రాంచందర్ రావు, ప్రదీప్ రావు,అభికృష్ణ, సత్యంగౌడ్, కునమల్ల రాజం, కైరి ముత్తయ్య , నందగిరి రవి,రాము,నాగరాజు, భూక్య శంకర్, సంతోష్ రావు, తిరుపతి నాయక్, రజినికాంత్ వెలమ సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు, మాజీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, పడిగేల గంగారెడ్డి, గంగిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చ్ 27



శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖ,ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. శ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి జిల్లాలోని క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీ, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

- స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి, మార్చి 27 (ప్రజాతీర్పు)**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మేడిపల్లిలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరుగగా, మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి కాలనీలో భక్తి వాతావరణం నెలకొని, జై శ్రీరాం నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీరామ నవమి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, ప్రజలందరూ ఐక్యంగా ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు,జావీద్ ఖాన్, యాసారం శ్రీనివాస్, ఆకుల మధుకర్, యాస రాజు,పింగళి జోగి రెడ్డి, కిరణ్ నాయక్, అమర్ పటేల్,బాలరాజు, వారికల శ్రీనివాస్, సురేష్, శంకర్ రెడ్డి, దేవాలయం చైర్మన్ కావడపు రాంరెడ్డి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం కమనీయం-సీతారాముల కల్యాణం..

- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక.
- ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్, కరీంనగర్ సిపి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్.
- పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం.
- ప్రతి ఏటా భక్తులకు అన్నదానం చేస్తున్న జమ్మికుంట రైస్, కాటన్ మిల్లర్లను అభినందించిన మంత్రి పొన్నం,ఇంచార్జి ప్రణవ్

**జమ్మికుంట మార్చి 27 (ప్రజాతీర్పు)**

అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ రాముడి దయవల్ల ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుకుంటున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సిపి గౌస్ ఆలం,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో కలిసి పాల్గొని అందజేశారు. అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికారు. కళ్యాణం ఆద్యంతం రామనామ స్మరణతో కమనీయంగా జరిగింది. అనంతరం ఆలయ ఆవరణలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీనీ కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కళ్యాణానికి వచ్చే భక్తులు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల మిల్లర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,ఇల్లందుకుంట ఆలయ చైర్మన్ ఇంగిలి రామారావు,డైరెక్టర్లు,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జమ్మికుంట కౌన్సిలర్లు,జమ్మికుంట,కమలాపూర్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,మండల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ప్రతి ఇంట్లో ఆనందం శాంతి ఐక్యతను నింపాలి


- ఘనంగా శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం
- ఛాంబర్ ఆఫ్ కామర్స్ కిరాణం మెడికల్ అండ్ ఫాన్సీ ఐరన్ మర్చెస్ అసోసియేషన్ పాలకవర్గం

**సూర్యాపేట మార్చి 27 (ప్రజాతీర్పు)**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్ హుజూర్ నగర్ పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని వర్తక సంఘంలో శ్రీరామనవమి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలిపినారు ఈ పర్వదినం సందర్భంగా పట్టణ సంఘం వారు మాట్లాడుతూ శ్రీరామనవమి ప్రతి ఇంట్లో ఆనందం శాంతి ఐక్యతను నింపాలని కోరినారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని సమాజంలో శాంతిభద్రతలను నెలకొనాలని కోరినారు శ్రీరాముడు ఆచరించిన సత్యం ధర్మం న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో అనుసరించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ అధ్యక్షుడు నీరుమళ్ళ వెంకట నరసింహారావు గౌరవ అధ్యక్షులు ఉప్పల రమేష్ బాబు కోశాధికారి వెచ్చ రాధాకృష్ణ కన్వీనర్ బొడ్డు శివ బ్రహ్మం కట్టమూరి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి సన్నిధి శ్రీనివాస్ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో సీతారామ కళ్యాణ మహోత్సవం

**పాపన్నపేట/మెదక్ మర్చి 27 ( ప్రజా తీర్పు ):**



ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి సీతా రాముల కళ్యాణం అధిక సంఖ్యలో భక్తుల సమక్షంలో వేదమంత్రాల నడుమ కన్నుల పండుగ నిర్వహించారు. సీతారామ కళ్యాణ మహోత్సవమునకు భాగంలో శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది ఇట్టికార్యంలో సూర్య శ్రీనివాస్ ప్రధానార్చకలు శంకర్ శర్మ, దీపక్ రెడ్డి,పాపగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వదంతులు నమ్మొద్దు - గ్యాస్ ఇంధనం సరఫరా పై మెదక్ జిల్లా ప్రజలకు కలెక్టర్ భరోసా

వాస్తవాలను గ్రహిద్దాం, ఆందోళనను వీడుదాం.

**మెదక్, మార్చి 27 ( ప్రజా తీర్పు ):**



అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు కలెక్టర్ ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించవచ్చు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విష యంలో, కూడా ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారి కి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని. కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎూ+ గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ (ఎూ+) సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 ఎూ+ గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేటి వరకు మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో ప్రజలు గమ నించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు.. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు.. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు. వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూ లైన్లు మాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమ యం, డబ్బు వృథానే. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.'



# ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం

డాక్టర్. శ్రీనివాస్, నాగరత్నల ఔధార్యం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 27 :**

జగిత్యాల ఆధ్యాత్మిక ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్. రాచకొండ శ్రీనివాస్- డాక్టర్.నాగరత్న దంపతుల గారి సౌజన్యంతో అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ హాజరై అన్నదానం ప్రారంభించారు. వాసవి మాత జన్మ నక్షత్రం తో పాటు శ్రీరామ నవమి శుభదినం రెండూ ఒకే రోజు రావడం ఈ సందర్భంగా 300 మందికి దాతల సహకారంతో అన్నదానం చేశామని ఆధ్యాత్మిక కుటుంబం నిర్వాహకులు సూర శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసెట్టి ప్రభాకర్, యాంసాని శ్రీనివాస్, ఎలిమిల్ల సాగర్, జిల్లా ప్రకాష్, రాయశీచు హరీష్, గుడిసె భద్రయ్య, మోటూరు సంపత్,మంచాల లచ్చన్న, కట్కూరి చంద్రమౌళి, అశోక్, సత్తన్న, సంపత్, రమేష్, కృష్ణ, శ్రీనివాస్, మహేష్, సూర్య ప్రకాష్, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్పల్లి, మార్చి 27(ప్రజాతీర్పు)**



కూకట్‌పల్లి రామాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతి సమేతంగా స్వామివారికి ముత్యాల తలంబ్రాలు మరియు పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో వారి కుమారుడు సందీప్ కుమార్తె శ్రీలత , మనవరాలు ఐరా అల్లుడు కోడలుసహా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. ఈ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చి, స్వామివారి దివ్య కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. హారతులు, పూజలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది.



# శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి

శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు.

**బోడుప్పల్, మార్చి 27 (ప్రజాతీర్పు)**

శ్రీరామనవమి ని పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వాడవాడల అంగరంగ వైభవంగా జరిగాయి. వెస్ట్ భీమ్ రెడ్డి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం తదితర కాలనీలలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

అభయాంజనేయస్వామి దేవాలయంలో భక్తుల రద్దీ

**హుజురాబాద్, మార్చి 27 (ప్రజాతీర్పు)**

హుజురాబాద్ పట్టణంలోని 22,23వ వార్డుల పరిధిలోనీ బుడిగ జంగం కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. వేద పండితుల మంత్ర పఠనం మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. జైశ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ కమిటీ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ పోరెడ్డి రజిత శంతన్ రెడ్డి దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాటు చేశారు.



## భక్తుల ఆకలి తీర్చిన శ్రీ అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవ వేళ

- భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సత్రం.

**జమ్మికుంట మార్చి 27 ప్రజాతీర్పు**

ఇల్లంతకుంట అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.లోక కళ్యాణం కోసం జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పోటెత్తిన భక్తుల కోసం శ్రీ అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం వారు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సత్రం నిర్వాహకులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. 'అన్నదాత సుఖీభవ' అనే నినాదంతో భక్తులందరికీ అత్యంత శుచిగా, రుచికరమైన భోజన సౌకర్యాన్ని కల్పించారు. అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో భక్తులకు వడ్డన చేస్తూ సేవా గుణాన్ని చాటుకున్నారు.ఎండ తీవ్రత దృష్ట్యా, స్వామివారి దర్శనం అనంతరం తమకు అన్నప్రసాదం అందించడం పట్ల భక్తులు సత్రం నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సత్రం ప్రతినిధులు మాట్లాడుతూ.. "స్వామివారి సేవలో భాగస్వాములవ్వడం మా అదృష్టమని, ప్రతి ఏటా ఇలాగే భక్తుల సౌకర్యార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని" పేర్కొన్నారు.



## హుజూర్ నగర్ ఘనంగా సీత రాముల కళ్యాణం

- 19వ వార్డ్ శాఖమూరి పవన్,కౌన్సిలర్ వలపుదాసు కృష్ణ ఆధ్వర్యంలో ఉత్సవాలు

**సూర్యాపేట మార్చి 27 (ప్రజాతీర్పు)**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీనగర్ కాలనీ,19వ వార్డులో శ్రీ సీతారాముల కళ్యాణం ఉదయం 12 గంటల నుండి ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పట్టణ మున్సిపాల్ చైర్పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మరియు 25వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి,3వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ నాగలక్ష్మి,17 వ వార్డ్ కౌన్సిలర్ సంధ్య అమర్ గౌడ్,14వ వార్డు కౌన్సిలర్ కవిత బాబురావు విచ్చేసి ఉత్సవాలను మరింత శోభాయమానంగా చేశారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి మరియు ఇతర కౌన్సిలర్లు స్వామివారికి తలంబ్రాలు సమర్పించి ఆశీర్వాదాలు పొందడం విశేషంగా నిలిచింది. శ్రీరాముడి బంగారు వర్ణ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముఖ్యంగా కులమత భేదాలు లేకుండా ముస్లిం మైనారిటీ సోదరులు కూడా శ్రీరామ సేవలో పాల్గొనడం మన సమాజంలోని ఐక్యతకు నిదర్శనం.ఆరు జంటలు పీటలపై కూర్చొని శ్రీ సీతారాముల కళ్యాణంలో భాగస్వామ్యం కావడం విశేషం.ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో కమిటీ సభ్యులు పావన్ కుమార్ శాఖమూరి,సతీష్ శాకమూరి,పొనుగుపాటి సత్యమయ్య,జిల్లా మాజీ వర్క్ బోర్డు డైరెక్టర్ సైదా మేస్త్రీ,వల్లపుదాసు రమేష్,రఫీ,చిల్లా కొండల్,ఎస్కే మీరా పాషా,సయ్యద్ రఫీ,నాగుల్ మీరా తదితరులు అద్భుతమైన ఏర్పాట్లు చేశారు అని వారు కొనియాడారు.

## రామనామ స్మరణతో మారుమ్రోగిన ఇల్లందకుంట

- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి ఈ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట మార్చి 27 ప్రజాతీర్పు**

తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలం తర్వాత కరీంనగర్ జిల్లాలోనీ అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ త్రేతా యుగంలో శ్రీరాములవారు వారి తండ్రి దేశానుసారం అరణ్యవాస సమయంలో అలసిపోయిన సీతా లక్ష్మణ సమేత శ్రీరాముడు ఇల్లంద వృక్షం కింద సేద తీరుతున్న సమయన వారి తండ్రి దశరథమహారాజ్ మరణ వార్త తెలిసిందట వారి తండ్రిగారికి ఇక్కడ ఉన్నటువంటి ఇల్లంద పలుకులతో శ్రాద్ధ కర్మలు నిర్వహించారట అని పురాణాలు చెబుతున్నాయి అలాంటి పుణ్యక్షేత్రం శ్రీ ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవాలయం ఆ స్వామివారి కృపా కటాక్షలతో పరిసర ప్రాంత ప్రజలు పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని తెలిపారు..

# మెదక్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం

- భక్తుల జయజయధ్వానాల మధ్య ఘన వేడుకలు..
- పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు..

**మెదక్, మార్చి 27 ( ప్రజా తీర్పు ):**



మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాలు, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవంగా జరిగింది. ఆలయ పూజారి ఆధ్వర్యంలో వేదపండితులు అభిజిత్ లగ్నంలో సంప్రదాయబద్ధంగా కళ్యాణ తంతును నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఉదయం 11:00 గంటలకు సీతారాములను పల్లకీలో తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు.సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ తంతును భక్తులు ఆనందభరితంగా తిలకించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. మెదక్ జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆయన గుణగణాలను అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రభుత్వం పేద ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కౌన్సిలర్లు మాయ గంగామణి మల్లేశం,కొట్టాల. లలితమ్మ విశ్వం,పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్,న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్ మాయ మల్లేశం,బిఆర్ఎస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామనవమి సందర్భంగా రామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ప్రత్యేక పూజలు

**మెదక్, మార్చి 27 (ప్రజా తీర్పు)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెదక్ టౌన్‌లోని శ్రీ రామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీరాముడిని దర్శించుకుని జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, జిల్లాలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో ఐక్యత, శాంతి వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. పూజల అనంతరం అర్చకులు ఎస్పీ తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం.

స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు..

**మెదక్, మార్చి 27 ( ప్రజా తీర్పు ):**

మెదక్ పట్టణంలోని ద్వారకా నగర్‌లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రభు రెడ్డి పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సంధ్య,నవీన్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సులోచన ప్రభు రెడ్డి,ఆరేళ్ల గాయత్రి ఆర్కే. శ్రీనివాస్ , బిఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఆలయాలపై అర్ధరాత్రి దాడులు.. విగ్రహాల ధ్వంసం

ఆలయాల పై కొంతమంది గుర్తు తెలియని దుండగులు దాడులు చేసి బీభత్సం సృష్టించారు

**మెదక్, మార్చి 27 ( ప్రజా తీర్పు):**

మెదక్ జిల్లా కేంద్రంలోని అవుసుసల పల్లి గ్రామంలోని మల్లన్న స్వామి దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం,పెద్దమ్మ దేవాలయాలలో తాళాలు పగలగొట్టి గర్భగుడిలోని పూజించే విగ్రహాలను ధ్వంసం చేసి ఆభరణాలని దొంగలించి హిందువుల మనోభావాలను దెబ్బతీయడం జరిగింది మత విద్వేషాలు రెచ్చగొడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని హిందూ సంఘాలు గ్రామ ప్రజలు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది దేవాలయాల పక్కన అక్రమంగా నిర్మించిన చర్చి నిర్వహకులపై సందేహంగా ఉందని ప్రజలు తెలియజేయడం జరిగింది మెదక్ డిఎస్పీ దుండగులను వెతికి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం శ్రీనివాస్ నాయనిక్ ప్రసాద్ సతీష్ పటేల్ సత్యనారాయణ మీాచీ రెడ్డి శివ కౌన్సిలర్ విశ్వం బజరంగ్ దళ్ నాయకులు పృథ్వీ బంటి సన్నీ వంశీ సాయి శ్రీకాంత్ గ్రామ యువకులు కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది..

## భారతదేశ ప్రజల సమస్యలపై ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఘాటైన ప్రశ్నలు

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 27**




పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై మరియు ఇంధన ధరల పెరుగుదలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల్లో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉండడం సాధారణ ప్రజలపై భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా, క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 50--60 డాలర్ల మధ్య ఉన్న సమయంలో కూడా, పెట్రోల్ ధర లీటర్‌కు 100 వరకు పెరగడం అన్యాయం అని విమర్శించారు. ఈ కాలంలో ప్రభుత్వం సుమారు 25 నుండి 30 లక్షల కోట్ల వరకు పన్నుల రూపంలో వసూలు చేసిందని, ఆ డబ్బు ఎక్కడ వినియోగించబడిందో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎల్పీజీ, గ్యాస్ కొరతపై వస్తున్న నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. దేశంలో కేవలం ఒక నెలకు సరిపడే గ్యాస్ నిల్వలు మాత్రమే ఉన్నాయనే వార్తలు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సహా తెలంగాణలో పెట్రోల్ బంక్‌ల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున చేరడం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయని వంశీ కృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల్లో నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలను పానిక్ మోడ్‌లోకి నెట్టే విధంగా పరిస్థితులు మారకూడదని, సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి, ఇంధన ధరలను తగ్గించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కోరారు.

# జల్ పల్లి లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- జల్ పల్లి గ్రామంలో శ్రీ శివ రామాంజనేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుకల

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి.27**





మహేశ్వరం నియోజకవర్గం పరిధి బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి సర్కిల్ 17. జల్ పల్లి గ్రామంలో శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలు అన్నదాన కార్యక్రమం స్వీకరించి సీతా రాముల పేర్ల మీద అర్చనలు కట్న కానుకలు వేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొరిగే మల్లేష్. మాజీ సర్పంచ్ సూర్ రెడ్డి కృష్ణారెడ్డి. సూర్ రెడ్డి జంగారెడ్డి. వై సుదర్శన్. కరణ్ కోర్ట్ విట్టల్ బాబా. యంజాల మహేందర్.దూడల బాలరాజ్ గౌడ్. ఎస్ రఘు రెడ్డి. మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్ గౌడ్. పోలేమోని జంగయ్య. మాజీ ఎంపిటిసి వై జనార్ధన్. రాపోల్ నరసింహా. ఎస్ గోపాల్ రెడ్డి. ఆర్ బాలయ్య.జి మురళి. డి మల్లేష్ గౌడ్.వై రామారావు. జవారి రాజు. జి ఆర్ దానయ్య. జి శ్రీనివాస్. డి శివ గౌడ్. మాజీ ఎంపిటిసి వై రాజు. వై శివకుమార్.డి శ్రీనివాస్ గౌడ్.సురేష్ గౌడ్. పి.నాగేష్. వై.జగన్. జె రాజు.వై దేవేందర్.డిసురేష్ గౌడ్. మరియు ఆలయ పూజారి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సీతారాముల కళ్యాణోత్సవం పాల్గొన్న కేఎల్ఆర్ & డిబిఆర్

(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి. 27



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ శ్రీ రామాలయం మరియు రామకృష్ణ పురం రామకృష్ణ పురం డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కె ఎల్ ఆర్ ) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుడటీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ( డి బి ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారి కళ్యాణ తంతును దగ్గరుండి తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ధర్మానికి ప్రతిరూపం శ్రీరామచంద్రుడని, లోక కళ్యాణం కోసం జరిగిన ఈ సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగడం సంతోషకరమని పేర్కొన్నారు. రామరాజ్యం అనేది సుపరిపాలనకు శాశ్వత నమూనా అని, శ్రీరాముని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు లిచిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ లితలాటి రమేష్ నేత యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, లింగస్వామి గౌడ్, చిక్కుళ్ళ శివ ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, రంజిత్మ తదితరులు పాల్గొన్నారు....





## శ్రీరాముని స్ఫూర్తితో జీవితం పావనం అవ్వాలి కావలి దశరథ

### శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ

(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మార్చి 27

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి కావలి దశరథ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . కావలి దశరథ మాట్లాడుతూ..ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా,రాజు గా శ్రీ రామ చరితం అన్ని విధాలా ఆదర్శ ప్రాయం. ఆమహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారక మంత్రం ! ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు –మన హృదయం ఆయన ఆలయం కావాలి. సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే –ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి. మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు – – అదే నిజమైన రామనవమి ఉత్సవం. భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు – అది జీవితం నడిపే మార్గదర్శి. ఇంటి లో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం – ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు. ప్రతి మనసులో రాముడు నివసిస్తే – ప్రతి రోజు శ్రీరామ నవమి అవుతుంది బంగారం. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది. తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్య మూర్తులను ప్రార్థిస్తూ... గ్రామంలో ఉన్న సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు విచ్చే సినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటాము

### పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

సిద్దిపేట మర్చి 27 (ప్రజాతీర్పు )



జిల్లాలో అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక బృందాలు నిర్వహించిన తనిఖీల్లో కుకునూరుపల్లి మరియు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహిస్తున్న నాలుగు బెల్ట్ షాపులను పట్టుకొని నలుగురు నిందితులపై కేసు నమోదు చేయడమైనది. కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి మంగోల్ గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో రెండు బెల్ట్ షాపులను గుర్తించి, అక్రమంగా మద్యం విక్ర యిస్తున్న ఇద్దరు వ్యక్తులు 1.ముష్ణం సురేష్(32) తండ్రి: బాలమల్లు, ముష్ణం 2.నరసింహులు ( 32 సం)తండ్రి: బాలమల్లు కేసు నమోదు చేయడం జరిగింది. కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధి: గురువన్నపేట గ్రామంలోని రెండు బెల్ట్ షాపులపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులైన 1.బుడిగె రాములు (తండ్రి: బాలయ్య, 60 సం॥), 2.బ్రాహ్మణపల్లి కనకయ్య (తండ్రి: రామయ్య, 55 సం॥), కేసు నమోదు చేయడం జరిగింది. ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత మద్యం మహమ్మారికి బానిస కాకుండా తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ, వారిని సరైన మార్గంలో నడిపించాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు మద్యానికి బానిసలు అవ్వకుండా చూడటంలో గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలని సూచించారు. సిద్దిపేట పోలీసులు కేవలం నేర నియంత్రణకే పరిమితం కాకుండా, యువత ఉజ్వల భవిష్యత్తు కోసం సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర– మెగా జాబ్ మేళా" అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనీ, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 100 కంపెనీలు ముందుకు వచ్చాయని, ఈ అవకాశాన్ని యువత ఉపయోగించుకోవాలని సూచించారు. త్వరలో జరగనున్న ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ఫిజికల్ ఈవెంట్స్ ట్రైనింగ్ (శారీరక దారుఢ్య శిక్షణ) నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సీపీ తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, పోలీస్ శాఖ కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని గౌరవప్రదమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని పిలుపునిచ్చారు. చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే వదిలిపెట్టబోమని, ప్రజలు మరియు యువత సిద్దిపేట పోలీసులకు సహకరించాలని కమిషనర్ కోరారు.



## అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణం

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 27

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్ర శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలోని సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం భాగంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఉదయం నుండి శ్రీ రామచంద్రస్వామి వారిని సీతమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. 12: 30 సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. స్వామి వారి కళ్యాణం లో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహా రెడ్డి, వారి దంపతులు, ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి దంపతులు మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు అనంతుల భూమయ్య, దంపతులు కూర్చున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామి వారి కళ్యాణం మహోత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమని నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, దీక్షాపరులు స్వామివారిని భారీ సంఖ్యలో దర్శించుకుని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాదాపు భక్తులు నాలుగు వేల మంది స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ సంవత్సరం సరైన సమయంలో భోజనాలు ఏర్పాట్లు చేయడం పట్ల వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



## అంతా రామ మయం జగమంతా రామ మయం

- శ్రీరామ నవమి శుభ దినాన... ప్రతి నోట రామ నామ స్మరణం.

సిద్దిపేట, మార్చి 27 ప్రజాతీర్పు

సిద్దిపేట నియోజకవర్గం లో దాదాపు 60 దేవాలయాలకి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తరుపున శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవం కు కానుక గా ఫల పుష్పాలు సమర్పించిన పార్టీ శ్రేణులు నాయకులు... సిద్దిపేట నియోజకవర్గం లో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాల్లో భక్తి పరవశ్యం వెల్లి విరిసింది.. శ్రీరామనామ స్మరణ తో కళకళ లాడింది.. సిద్దిపేట పట్టణం లోని రామాలయం, పంచముఖ హనుమాన్ దేవాలయం, గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం, శ్రీరామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయం, పట్టణం లోని పలు దేవాలయాలకి ఫల పుష్పాలు సమర్పించారు.. పట్టణం లో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి కవిత దంపతులు, సీనియర్ నాయకులు మచ్చ వేణు గోపాల్ రెడ్డి, పాల సాయిరాం, యూత్ అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ వార్డ్ లోని కౌన్సిలర్స్ తదితరులు ఆలయాల్లో హరీష్ రావు గారు పంపించిన కానుక ను సమర్పించారు.. చిన్నకోడూరు మండలంలోని అల్లిపూర్, మైలారం, కమ్మర్లపల్లి, మేడిపల్లి, సలేంద్రి, మాచాపూర్, చంద్లాపూర్, గోనెపల్లి మరియు చిన్నకోడూరు గ్రామాలలోని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఫల పుష్పాలు అందజేసిన.. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, కాల్వ ఎల్లయ్య, కీసర పాపయ్య, కాముని ఉమేష్ చంద్ర, మరియు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, మండల సీనియర్ నాయకులు, యువజన విద్యార్థి విభాగం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.. నంగునూర్ మండలం లోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీరామ నవమి శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యానోత్సవానికి హరీష్ రావు కానుక ఫల పుష్పాలు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమిరెడ్డి, సారయ్య, సీనియర్ నాయకులు కిష్టా రెడ్డి ఆలయాలకు సమర్పించారు.



## అంబరాన్నంటిన సీతారాముల కళ్యాణం

- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- ఏడుపాయల దేవస్థానం నుంచి పట్టు వస్త్రాల సమర్పణ

పాపన్నపేట /మెదక్, మార్చి 27 ( ప్రజాతీర్పు ):

మండల కేంద్రం పాపన్నపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా సాగిన వివాహ తంతు భక్తజనాన్ని పులకింపజేసింది. ఉదయం గణపతి పూజ, పుణ్యహ వచనం, కళ్యాణ మహోత్సవం అనంతరం ఓడి బియ్యం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పాపన్నపేట గడికోటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీ ఏడుపాయల వనదుర్గామాత దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పాపన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై ఎడ్లబండ్ల ఊరేగింపు ఎంతో ఘనంగా నిర్వహించారు.

## జాన్ పహాడ్ గ్రామంలో ప్రజల మన్ననలు పొందిన రామాంజనేయ యుద్ధంనాటిక

సూర్యాపేట మార్చి 27 (ప్రజాతీర్పు)



సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో .శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఈ మార్చి 26, న రాత్రి 8 గంటలకు తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి వారిచే సీనియర్ కళాకారులతో పాలకీడు మండల పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షుడు షేక్ ముస్తఫా దర్శకత్వంలో శ్రీ రామాంజనేయ యుద్ధం పూర్తి నాటకం ఉచిత పౌరాణిక నాటకం రాత్రి ప్రదర్శించారు. ఈ నాటికను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను మళ్ళీ ఈనాడు బ్రతికిస్తున్నందుకు కళాకారులందరికీ నా కృతజ్ఞతలని నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇట్టి నాటికను చూడటానికి చుట్టు ప్రక్కల ఉన్న కళాకారులు కళాభిమానులు కలపోషకులు తెలంగాణ రాష్ట్ర కళాకారులే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుండి కూడా పెద్ద ఎత్తున హాజరై నాటికను తిలకించారు.



## దొంతపూర్ సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 27

జగిత్యాల జిల్లా ధర్మపురి:

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మపురి మండలం దొంతపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి కల్యాణాన్ని వీక్షించి ఆశీస్సులు పొందారు. గామ ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికి, కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళతో వివాహితుడి సహ జీవనం చట్ట విరుద్ధం కాదు!



వివాహితుడైన పురుషుడు ఒక మహిళతో సహజీవనం చేయడం చట్టరీత్యా నేరం కాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. వ్యక్తిగత హక్కులను పరిరక్షించాల్సిన న్యాయస్థానం విధిని సామాజిక నైతికత అధిగమించలేదని కూడా హైకోర్టు పేర్కొన్నది. మహిళ కుటుంబం నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నుంచి రక్షణ కోరుతూ ఓ సహజీవన జంట దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు వివాహితుడైన పురుషుడు మేజర్ అయిన మహిళతో పరస్పర అంగీకారంతో సహజీవనం చేసినపుడు ఇందులో ఎలాంటి నేరం లేదని తెలిపింది. వివాహితుడైన పురుషుడు మేజర్ అయిన మరో మహిళతో ఆమె అంగీకారంతో సహజీవనం చేస్తున్నంత మాత్రాన అతనిపై ఎలాంటి నేరం మోపడానికి ఆస్కారం లేదు. నైతికతను, చట్టాన్ని వేర్వేరుగా ఉంచాలి. చట్టప్రకారం ఎలాంటి నేరం రుజువు కానపుడు పౌరుల హక్కులను పరిరక్షించే విషయంలో న్యాయస్థానం తీసుకునే చర్యలకు సామాజిక అభిప్రాయాలు, నైతికత మార్గదర్శకం కావు అని న్యాయస్థానం పేర్కొన్నది. తన ఇష్టప్రకారమే ఆ వ్యక్తితో కలసి జీవిస్తున్నానని పోలీసు సూపరింటెండెంట్‌కు ఆ మహిళ తెలియచేసిందని, అయినప్పటికీ తన కుటుంబం నుంచి వస్తున్న పరువు హత్య బెదిరింపులపై పోలీసులు చర్య తీసుకోలేదని హైకోర్టు పేర్కొన్నది. ఇద్దరు మేజర్లను రక్షించడం పోలీసుల విధిగా కోర్టు స్పష్టం చేసింది. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్పీ ఎటువంటి చర్య తీసుకోలేదని పేర్కొన్న హైకోర్టు సహజీవనం చేస్తున్న ఇద్దరు మేజర్లను రక్షించాల్సిన బాధ్యత పోలీసులదని తెలిపింది. ఆ జంటకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత షాజహాన్‌పూర్ ఎస్పీదేనని పేర్కొంటూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసు జారీచేసింది.

# వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) మార్చ్ 27:**

హరిహర క్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ తరపున పట్టు వస్త్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ , ఆలయ ఈవో ఎల్. రమాదేవి అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి రాగానే అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ తరఫున కూడా ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించబడ్డాయి. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు కూడా పట్టు వస్త్రాలను



సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, వేములవాడ ఆర్డీఓ శ్రీమతి రాధాబాయి, ఆలయ అధికారులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**పెగడపల్లి, మార్చి 27 (ప్రజాతీర్పు )**

శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రి గారికి ఘన స్వాగతం పలికారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు ధర్మపురి నియోజకవర్గ ప్రజలపై శ్రీ సీతారామ లక్ష్మణుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



## జైశెట్టి రమణయ్యకు నివాళి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 27.**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ముఖ చరిత్రకారుడు, రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,అడ్వకేట్ నరేందర్,తదితరులు ఉన్నారు.




## 9 లక్షల కోట్ల సంపద ఆవిరి భారీగానష్టపోయిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ, మార్చి 27: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ కుప్పకూలాయి. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ఇప్పట్లో ముగిసే అవకాశాలు లేవన్నట్టు వచ్చిన వార్తలు మదుపరులను అమ్మకాల వైపు నడిపించాయి. దీంతో వరుసగా రెండు రోజులుగా లాభపడిన సూచీలు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు మళ్లీ బుసలు కొడుతుండటంతో దేశీయ మదుపరుల ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నది. ఫలితంగా ఇరు సూచీలు రెండు శాతానికి పైగా నష్టపోయాయి. వారాంతపు ట్రేడింగ్‌లో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 1,690.23 పాయింట్లు లేదా 2.25 శాతం నష్టపోయి 73,583.22 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 1,739 పాయింట్లు నష్టపోయింది. మరో సూచీ నిఫ్టీ 486.85 పాయింట్లు లేదా 2.09 శాతం కోల్పోయి 22,819.60 వద్ద స్థిరపడింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.8,86,383.92 కోట్లు కరిగిపోయి రూ.4,22,15,450.82 కోట ?ల(4.46 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. బ్లూచిప్ సంస్థల షేర్లు అత్యధికంగా నష్టపోవడం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 4.55 శాతం నష్టపోవడంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.87,014 కోట్లు కరిగిపోయి రూ.18,24,515.62 కోట్లకు పడిపోయింది. వీటితోపాటు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోగా.. టీసీఎస్, భారతీ ఎయిర్‌టెల్, పవర్ గ్రిడ్, సన్‌ఫార్మా షేర్లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అన్ని రంగాల సూచీలు పతనం చెందాయి.



## డాలర్ దెబ్బకు రూపీ విలవిల

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మరింత దిగజారింది. శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ఠానికి క్షీణించింది. ఈ ఒక్కరోజే ఏకంగా 89 పైసలు పతనమై మునుపెన్నడూ లేనివిధంగా 94 మార్కు ఎగువన ముగిసింది. 95 దరిదాపుల్లోకి వెళ్లి 94.85 వద్ద నిలిచింది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో విజృంభిస్తున్న ముడి చమురు ధరలు.. ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయిపై ఒత్తిడిని తీవ్రతరం చేశాయి. దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరుగడంతో రూపీ భారీగా బలహీనపడింది. కాగా, దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో పెరుగుతున్న ముడి చమురు ధరలు.. భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతినీ అడ్డుకుంటాయన్న ఆందోళనలు కనిపించాయి. ఇది కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని ఫారెక్స్ డీలర్లు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. మరోవైపు అదేపనిగా విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను దేశీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి వెనుకకు తీసుకుంటుండటం కూడా రూపాయిని కోలుకోకుండా చేస్తున్నది.



## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి 27**

శ్రీరామనవమి సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి ఎమ్మెల్యే కి సాల్వాతో సత్కరించి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు శ్రీరామనవమి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, ముత్యంపేట గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, మ్యాక లక్ష్మణ్, సర్వాపూర్ సర్పంచ్ జంగిలి హనుమంతు, బండి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాథెల్త్ ప్రెసిడెంట్‌గా సంగీతా రెడ్డి



హెల్త్‌కేర్ ఇండస్ట్రీ బాడీ నాథెల్త్ నూతన ప్రెసిడెంట్‌గా అపోలో హాస్పిటల్స్ గ్రూపు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి నియ మితులయ్యారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను ఆమె ఈ బాధ్యతలు నిర్వహిం చనున్నారు. మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్ చైర్‌పర్సన్ అమీరా షా స్థానాన్ని సంగీతా రెడ్డి భర్తీ చేయనున్నారు.





## కరిగిపోతున్న విదేశీ నిల్వలు

విదేశీ నిల్వలు కరిగిపోతున్నాయి. గత నెల రోజులుగా తగ్గుతూ వచ్చిన రిజర్వులు 700 బిలియన్ డాలర్ల దిగువకు పడిపోయినట్లు రిజర్వు బ్యాంక్ తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. ఈ నెల 20తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 11.413 బిలియన్ డాలర్లు తరిగిపోయి 698.346 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. గోల్డ్ రిజర్వులు తగ్గుముఖం పట్టడం ప్రధాన కారణమని పేర్కొంది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 7.053 బిలియన్ డాలర్లు తగ్గి 709.759 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. వరుసగా రెండు వారాల్లో 20 బిలియన్ డాలర్ల వరకు తగ్గినట్లు అయింది. ఫిబ్రవరి నెల చివరి వారంలో రికార్డు స్థాయి 728.494 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ప్రారంభమైన నాటినుంచి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. గత వారం లో విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 2.127 బిలియన్ డాలర్లు ఎగబాకి 557.695 బి.డాలర్లకు చేరుకున్నాయి.

## మళ్లీ పెరిగిన విద్యుత్తు వినియోగం

**18 వేలు దాటిన పీక్ డిమాండ్**



రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం మళ్లీ పెరిగింది. గురువారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 336.266 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగమైంది. దీంతో పీక్ డిమాండ్ 18,052 మెగావాట్లుగా నమోదైంది. ఈ నెలలో విద్యుత్తు పీక్ డిమాండ్ 18 వేల మెగావాట్లు దాటడం ఇది నాలుగోసారి. రాష్ట్రంలో విద్యుత్త పీక్ డిమాండ్ ఈ నెల 3న 18,139 మెగావాట్లు, 12న 18,095 మెగావాట్లు, 13న 18,228 మెగావాట్లుగా నమోదైంది. కానీ, ఈ నెల 18న పీక్ డిమాండ్ 15,058 మెగావాట్లకు పడిపోయింది. మార్చి రెండో వారం తర్వాత వర్షాలు కురవడమే ఇందుకు కారణం. ఈ నెల 18 తర్వాత మళ్లీ ఎండలు ముదరడంతో విద్యుత్తు వినియోగం, పీక్ డిమాండ్ క్రమంగా పెరుగుతున్నది. ఈ హెచ్చుతగ్గులు అధికారులను కలవరపెడుతున్నాయి.

# విమానయానానికి వార్ సెగ

- ఈ సమ్మర్‌లో 10% తగ్గనున్న సర్వీసులు
- ఇప్పటికే గల్ఫ్ దేశాలకు 72 శాతం తగ్గిన విమాన రాకపోకలు
- చమురు ధరలతో పెరుగుతున్న నిర్వహణ వ్యయం
- దేశ, విదేశీ ప్రయాణికులపై చార్జీల భారం




భారతీయ విమానయాన రంగంపై పశ్చిమాసియా సంక్షోభం ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో ఇప్పటికే గల్ఫ్ దేశాలకు దేశీయ విమానయాన సంస్థలు 72 శాతం సర్వీసులను తగ్గించేశాయి. దాదాపు నెల రోజుల క్రితం ఫిబ్రవరి 28న వార్ మొదలవగా.. అప్పట్నుంచి మిడిల్ ఈస్ట్ దేశాలకు విమానాలు నడుపుతున్న భారతీయ సంస్థలు ప్రతి నాల్గింటిలో సుమారు మూడింటిని రద్దు చేశాయి. ఈ నేపథ్యంలో ఈసారి సమ్మర్ లోనూ విమానాల సంఖ్యను తగ్గించేయనున్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. మార్చి 29 నుంచి అక్టోబర్ 24 వరకు దేశీయంగా వారానికి 23,049 విమానాలే నడువనున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో నడిచినవి 25,610గా ఉన్నాయి. దీంతో ఈ ఏడాది 10 శాతం (2,561 విమానాలు) రద్దీ తగ్గనున్నది. ఈ మేరకు డీజీసీఏకు చెందిన ఓ సీనియర్ అధికారి స్పష్టం చేశారు.

### ఎందుకీ పరిస్థితి?

ఈ ఏడాది మార్కెట్‌లో అనిశ్చిత పరిస్థితి అధికంగా ఉన్నదని విమానయాన సంస్థల వర్గాలు పీటీఐతో పేర్కొన్నాయి. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల నడుమ ఈసారి దుబాయ్ తదితర గల్ఫ్ ప్రాంతాలకు విమాన సర్వీసులు బాగా తగ్గిపోయాయి. అలాగే అమెరికా-ఇజ్రాయెల్ దేశాలకు మద్దతుగా ఉంటున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్నది. దీంతో అక్కడ ముడి చమురు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని ఎగదోస్తుండగా.. విమానాల నిర్వహణ వ్యయం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఫలితంగా టిక్కెట్ రేట్లను పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇవన్నీ కూడా చాలామంది సమ్మర్ టూర్లను ప్రభావితం చేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ ఉద్యోగులు చెప్తున్నారు. ఇందుకు తగ్గట్టే విమాన సర్వీసుల సంఖ్యనూ తగ్గించేందుకు విమానయాన కంపెనీలు నిర్ణయించాయి. వచ్చే నెల ఏప్రిల్ నుంచి రోజూ దాదాపు 2వేల విమానాలను నడుపాలని ఇండిగో భావించింది. అయితే ఇప్పుడు మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దృష్ట్యా పునరాలోచనలో పడింది. పెరుగుతున్న ఇంధన ధరలు, పడిపోతున్న రూపాయి మారకం విలువ కూడా విమానయాన రంగంపై ఒత్తిడిని పెంచుతున్నాయి.

### ఎయిర్‌లైన్స్‌కు ట్రిపుల్ షాక్

పశ్చిమాసియా సంక్షోభంతో ఎయిర్‌లైన్స్‌కు మూడు రకాలుగా నష్టం వాటిల్లుతున్నది. ఒకటి పెరుగుతున్న ఇంధన ధరలైతే, మరొకటి యుద్ధం కారణంగా ఆయా దేశాలు తమ గగనతలాలను మూసివేయడం, ఇంకొకటి రూపాయి నష్టాలు. పెరిగిన ఇంధన ధరలతో ప్రయాణికులు చార్జీల భారం మోపాల్సి వస్తుండటంతో వ్యాపారం దెబ్బతింటున్నది. అలాగే వివిధ దేశాల్లో గగనతల ఆంక్షలతో ఆయా మార్గాల్లో గమ్యస్థానాలను చేరాలంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తున్నది. ఇక డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలకు పతనమవుతుండటం కూడా ఎయిర్‌లైన్స్‌కు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతున్నది. ఎయిర్‌క్రాఫ్ట్ లీజులు, నిర్వహణ వ్యయం, విడిభాగాల కొనుగోలు, విదేశీ సిబ్బంది వేతనాల చెల్లింపులు వంటి డాలర్ ఆధారిత ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయని ఎయిర్‌లైన్స్ లబోదిబోమంటున్నాయిప్పుడు.

### ఏప్రిల్ 1 నుంచి మొదలు..

పెరుగుతున్న చమురు ధరల ప్రభావం.. ఏప్రిల్ 1 నుంచి విమానయాన ఇంధన (ఏటీఎఫ్) ధరల సవరణల్లో కనిపించవచ్చని భారత పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అంటున్నారు. ఆర్థికపరంగా ఈ సంక్షోభం పూర్తి ప్రభావం ముమ్ముందు ఉంటుందని ఉద్యోగులనుద్దేశిస్తూ ఎయిర్ ఇండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ చేసిన వ్యాఖ్యలు..

# ధనాధన్ దంచుడే..

- నేటి నుంచి ఐపీఎల్
- హైదరాబాద్, బెంగళూరు మధ్య తొలి పోరు



అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రికెట్ పండుగ రానే వచ్చింది. మండు వేసవిలో ఇంటిల్లిపాదిని అలరించేందుకు అన్ని హంగులతో ఐపీఎల్ ముస్తాబైంది. సొంతగడ్డపై ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తూనే ఐపీఎల్ మజాను పొందేందుకు ఫ్యాన్స్ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. 18 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని 19వ సీజన్‌లోకి అడుగుపెడుతున్న ఐపీఎల్..ఈసారి మరింత జోష్‌ను అందించడం ఖాయంగా కనిపిస్తున్నది. పొట్టి ప్రపంచకప్‌తో కోట్లాది మంది అభిమానుల కల నెరవేరిన వేళ ఐపీఎల్ రెట్టింపు క్రేజ్‌తో దుమ్మురేపే అవకాశముంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్ల మధ్య పోరుతో ఐపీఎల్‌కు అధికారికంగా తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి ఎలాంటి ఆరంభ వేడుకలు లేకుండానే ఐపీఎల్ సాదాసీదాగా మొదలుకానుంది. గతేడాది తొక్కిసలాటలో మరణించిన 11 మందికి నివాళిగా ఈసారి ప్రారంభ కార్యక్రమాన్ని మినహాయించారు. వారికి మద్దతుగా నిలిచేందుకు స్టేడియంలో 11 సీట్లను మృతుల కుటుంబాలకు కేటాయించారు. దీనికి తోడు మ్యాచ్ రోజు ఆర్‌సీబీ ప్లేయర్లంతా 11 నంబర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్‌లో పాల్గొననున్నారు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిరుడు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన ఆర్‌సీబీ మరోమారు అదే ఫీట్‌ను పునరావృతం చేయాలని చూస్తున్నది. పరుగుల వరద పారే అవకాశమున్న చిన్నస్వామిలో సన్‌రైజర్స్‌ను తొలి పోరులో ఎలా ఎదుర్కొవాలనే దానిపై దృష్టి పెట్టింది. స్టార్ బౌలర్ల గైర్హాజరీలో ఇరు జట్లు ఒకింత బలహీనంగా కనిపిస్తున్నా.. బ్యాటింగ్ పరంగా చాలా బలంగా ఉన్నాయి. చిన్నస్వామి ఫ్లాట్ వికెట్‌పై ఈసారి 300 మార్క్ టచ్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓవైపు ఇషాన్ కిషన్, అభిషేక్‌శర్మ, హెడ్, క్లాసెన్‌తో హైదరాబాద్ దుర్భేద్యంగా కనిపిస్తుంటే..కోహ్లీ, డేవిడ్, సాల్ట్, బెతెల్, రజత్, షెఫర్డ్‌తో ఆర్‌సీబీ అంతే పటిష్టంగా ఉంది.

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ భారీగా తగ్గింపు.. ధరలు తగ్గుతాయా?



కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించింది. పెట్రోల్‌పై లీటర్‌కు రూ.3 తగ్గించగా.. డీజిల్‌పై పూర్తిగా (జీరో) రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఇప్పటివరకు పెట్రోల్‌పై లీటర్‌కు రూ.13, డీజిల్‌పై రూ.10 వరకు ఎక్సైజ్ సుంకం కేంద్రం వసూలు చేస్తోంది.

### పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయా?

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గించినప్పటికీ వినియోగదారులకు వెంటనే ఉపశమనం లభించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి దాదాపు మూతబడటంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు సరఫరాలో తీవ్ర ఇబ్బందులు తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు కూడా పెరిగాయి. ఇప్పుడు తగ్గించిన ఎక్సైజ్ డ్యూటీని.. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తమ నష్టాన్ని తగ్గించుకోవడానికి వినియోగించే అవకాశం ఉంది. దీనివల్ల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరకపోయినప్పటికీ.. భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా ఈ నిర్ణయం కొంతవరకు ఉపయోగపడే అవకాశం ఉంది.




## 700 బిలియన్ డాలర్లకు హెల్త్‌కేర్ రంగం

దేశీయ హెల్త్‌కేర్ రంగం వచ్చే ఐదేండ్లలో 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని సర్వే వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 300 బిలియన్ డాలర్లుగా ఉన్న హెల్త్‌కేర్ రంగం 2029–30 నాటికి రెండింతలు కంటే అధికంగా పెరిగి 700 బిలియన్ డాలర్ల (58 లక్షల కోట్లు)కు చేరుకోనున్నట్టు ప్రాక్సిస్ గ్లోబల్ అలయెన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయ దేశాల్లో హెల్త్‌కోసం పెడుతున్న ఖర్చులో భారత్‌లో కేవలం ఒక్క శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నట్టు 'ఇండియా హెల్త్ ఫైనాన్సింగ్ పొజిషన్ పేపర్ 2026'లో వెల్లడించింది. మరోవైపు, మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి 2035 నాటికి హెల్త్‌కేర్ రంగంలో 200 బిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరమవుతాయని పేర్కొంది. ఒక్క మిలియన్ డాలర్ల పెట్టుబడితో గరిష్ఠంగా 23–27 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వాలతోపాటు ప్రైవేట్ రంగాలు సంయుక్తంగా భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో ప్రతి వెయ్యి మందికీ 0.9 డాక్టర్లు, 1.8 నర్సులు, 1.6 బెడ్స్ ఉన్నాయి. 2035 నాటికి మరో 10 లక్షల మంది డాక్టర్లు, 35 లక్షల మంది నర్సులు అవసరమవుతాయని నివేదిక అంచనావేస్తున్నది.



## బళ్లారిలో భారత కబడ్డీ క్యాంప్

ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్‌లో పతకాలే లక్ష్యంగా భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నాయి. జపాన్ వేదికగా ఈ ఏడాది ఆఖర్లో జరుగనున్న ఆసియా గేమ్స్‌ను దృష్టిలో పెట్టుకుని భారత కబడ్డీ జట్టు బళ్లారిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంప్‌లో శిక్షణ పొందుతున్నాయి. ఈనెల 27 నుంచి మొదలై ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణాశిబిరంలో స్టార్ కబడ్డీ ప్లేయర్లు నవీన్‌కుమార్, పవన్ సెహ్రావత్, అర్జున్ దేశ్వాల్, సోనాలీ విష్ణు షింగటే ట్రైనింగ్ తీసుకుంటున్నారు. హై ఫెర్ఫార్మెన్స్ స్ట్రెంథ్ అండ్ కండీషనింగ్ క్యాంప్‌లో ప్లేయర్ల ఫిట్‌నెస్‌తో పాటు మెళకువలపై దృష్టి సారించనున్నారు.


### ఉత్తమ ప్లేయర్లుగా హార్దిక్, నవనీత్

న్యూఢిల్లీ: తమ అద్భుత ప్రదర్శనతో దేశానికి చిరస్మరణీయ విజయాలందించిన హార్దిక్ సింగ్, నవనీత్‌కౌర్ ప్రతిభకు తగిన గుర్తింపు లభించింది. శుక్రవారం హాకీ ఇండియా(హెచ్‌ఐ) అవార్డుల కార్యక్రమంలో హార్దిక్‌సింగ్‌తో పాటు నవనీత్‌కౌర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద ఇయర్' అవార్డులు దక్కాయి. మాస్కో ఒలింపిక్స్‌లో పసిడి పతకం గెలిచిన భారత జట్టులో సభ్యుడైన జాఫర్ ఇక్బాల్‌కు 'ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు లభించింది.

## బ్యాంకుల్లో గడబిడ


దేశీయ బ్యాంకింగ్ రంగంలో ప్రైవేట్ రంగ బ్యాంకులూ కీలకం. అయితే ఇటీవలికాలంలో ఆయా బ్యాంకుల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు.. డిపాజిటర్లు, మదుపర్లలో నమ్మకాన్ని సడలిస్తున్నాయి. మొండి బకాయిలను మించి బోర్డ్ రూమ్ వార్‌తో బ్యాంకర్లు సమస్యల్ని ఎదుర్కొంటున్నారు మరి. ఉన్నతస్థాయి అధికారుల రాజీనామాలు, లెక్కల్లో తేడాలను చూస్తే.. అసలు ఈ బ్యాంకుల్లో ఏం జరుగుతున్నది? అన్న సందేహాలు రాకమానవు. గత 3 నెలల్లో నిఫ్టీ బ్యాంక్ సూచీ ఓవరాల్‌గా దాదాపు 9.88 శాతం క్షీణించింది. ముఖ్యంగా దేశీయ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్ వాల్యూనే సుమారు 21 శాతం పడిపోవడం గమనార్హం. గడిచిన వారం రోజుల్లోనే ఇంచుమించు 7 శాతం నష్టాలు వాటిల్లాయి. బ్యాంకింగ్ రంగంలో బలహీనపడిన ఇన్వెస్టర్ సెంటిమెంట్‌కు ఇది నిదర్శనంగా నిలుస్తున్నది. సాధారణంగా బ్యాంకులకు అతిపెద్ద సమస్య మొండి బకాయిల (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) వంటి బ్యాలెన్స్ షీట్ రిస్కులే. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులతో పోల్చితే ప్రైవేట్ బ్యాంకులకు ఈ తలనొప్పి తక్కువే. కానీ అంతకుమించి ఇబ్బందుల్నే ఈ బ్యాంకులు ఎదుర్కొంటున్నాయనిపిస్తున్నది. ఈ క్రమంలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నాన్–ఎగ్జిక్యూటివ్ చైర్మన్, స్వతంత్ర డైరెక్టర్ అటాను చక్రవర్తి అనూహ్య రాజీనామా.. స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్ విలువను ఒక్కసారిగా కుప్పకూల్చింది. తన వ్యక్తిగత విలువలు, నైతికతకు విరుద్ధంగా బ్యాంక్ కార్యకలాపాలు సాగుతున్నాయంటూ తప్పుకోవడం.. బ్యాంక్‌లో పాలనాపరమైన సంక్షోభం అనుమానాలను రేకెత్తించింది. ఆ తర్వాత బ్యాంక్‌లోని మిగతా పెద్దలు వివరణ ఇచ్చినా.. మార్కెట్‌లో జరుగాల్సిన నష్టం మాత్రం జరిగిపోయింది.

## టాలీవుడ్ పిలుస్తుంది.. తిరిగి తెలుగులో సినిమాలకు రెడీ అయిన కృతి శెట్టి



కృతి శెట్టి. ఈ చిన్నది తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అంతకు ముందు కార్తీ హీరోగా నటించిన నా పేరు శివ సినిమాలో ఇలా కనిపించి అలా వెళ్తుందని టాక్. కానీ అది నిజం కాదు. ఇక ఇప్పుడు ఆమె హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. ఈ క్రమంలోనే ఇటీవలే కార్తీ హీరోగా నటిస్తున్న సినిమాలో ఆయన సరసన హీరోయిన్ గా చేసింది. వాతియార్ అనే సినిమాలో కార్తీకి జోడీగా కృతిశెట్టి నటించింది. అలాగే జయం రవితో ఓ సినిమా చేస్తుంది. ఆ మధ్య ఈ సినిమా నుంచి ఓ సాంగ్ విడుదల చేశారు. ఆ సాంగ్ సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది.





## పానంతో సావుకు ఎదురెళ్లే ఆట

పెద్ది ఓ ఆటకూలి. అన్ని ఆటలు ఆడగల సమర్థుడు. ఓ సందర్భంలో కుస్తీ బరిలోకి దిగాల్సి వచ్చింది. ఇక ప్రత్యర్థుల్ని మట్టికరిపించడం తరువాయి అన్నట్లు పెద్ది రంగంలోకి దిగాడు. పహిల్వాన్ లాంటి దృఢకాయంతో అతను బరిలో చేసిన పోరును వెండితెర మీద చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. శుక్రవారం అగ్ర హీరో రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా ఆయన తాజా చిత్రం 'పెద్ది' గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'కుస్తీ అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పానంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే వాయిస్‌ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉంది. సిక్స్‌ప్యాక్ బాడీ, ఇంటెన్స్ స్క్రీన్‌ప్రజెన్స్‌తో రామ్‌చరణ్ ట్రాన్స్‌ఫర్మేషన్ హైలైట్‌గా నిలిచింది. గ్లింప్స్ చివరి సన్నివేశంలో గదను పట్టుకొని హనుమంతుడిలా కనిపించిన తీరు శ్రీరామనవమి పర్వదినం తాలూకు ఆనందోత్సాహాల్ని ఆవిష్కరించింది. విజువల్స్‌తో పాటు ఏ.ఆర్.రెహమాన్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంది. చివరగా 'చూడుమే..ఆటే నా పొగరు' అంటూ ఉత్తరాంధ్ర యాసలో రామ్‌చరణ్ చెప్పిన సంభాషణ ఆయన పాత్ర తాలూకు దృక్పథాన్ని తెలియజేసేలా ఉంది. ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, నిర్మాణ సంస్థ: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, రచన–దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

## అలియా.. గోల్డెన్ అవర్ లవ్



రోజురోజుకీ దక్షిణాదిపై అలియా ప్రేమ పెరిగిపోతున్నది. 'ఆర్‌ఆర్‌ఆర్' షూటింగ్ టైమ్‌లో హైదరాబాద్‌తో ప్రేమలో పడిన అలియా.. రీసెంట్‌గా ఓ ప్రత్యేక కార్యక్రమం కోసం చెన్నై వెళ్లి, అక్కడి సముద్ర తీరంలో విహరించింది. తమిళ అభిమానులు తనపై చూపించిన ప్రేమను చూసి పరవశించింది. ఈ సందర్భంగా సూర్యాస్తమయానికి ముందు వచ్చే 'గోల్డెన్ అవర్' టైమ్‌లో బీచ్‌లో ఫొటోలు దిగి ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'గోల్డెన్ అవర్.. ఇంతటి ప్రేమని అందించినందుకు థాంక్యూ చెన్నై' అంటూ ఫొటోలతోపాటు ఓ పోస్ట్ కూడా పెట్టింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నాయి.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020